నిజం మా నైజం...!

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 3 సంచిక: 257 శుక్రవారం, 10 జనవరి, 2025 పేజీలు - 4 వెల : 3/-




# భూమికి భూమి ఇవ్వాలి

- లేదా బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలి
- త్రిపుల్‌ఆర్ నిర్వాసితుల డిమాండ్
- చౌటుప్పల్‌లో హైవేపై రాస్తారోకో
- రెండు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు



**చౌటుప్పల్ టౌన్, భువనగిరి రూరల్,** భూమికి భూమి ఇచ్చి, బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలని త్రిపుల్‌ఆర్ నిర్వాసితులు డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ పట్టణంలోని 65వ నెంబరు జాతీయ రహదారిపై త్రిపుల్ ఆర్ నిర్వాసితులు ఐదారు నిమిషాలపాటు రాస్తారోకో చేశారు. దీంతో జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు హైవేపై భైఠాయించిన భూ నిర్వాసితులను తొలగించి 10 నిమిషాల్లో వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేశారు. దీంతో ఆందోళనకు వచ్చిన మహిళలు విధుల్లో ఉన్న మహిళా పోలీసలతో వాగ్వాదానికి దిగారు. చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నిర్వాసితులను అక్కడినుంచి శాంతి యుతంగా పంపించి వేశారు.అంతకుముందు ఆర్డీవో కార్యాలయం ఎదుట చౌటుప్పల్, వలిగొండ మండలాలకు చెందిన త్రిపుల్‌ఆర్ నిర్వాసితులు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిపుల్‌ఆర్‌లో కోల్పోయే భూమికి భూమి ఇవ్వాలని, లేదంటే బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలన్నారు. లేదంటే అలైన్‌మెంట్ మార్చాలని భూ నిర్వాసితులు డిమాండ్‌చేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మొహరించడంతో భూ నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూరుగు కృష్ణా రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, భూ నిర్వాసితుల ఐక్య వేదిక ఆర్గనైజర్ దబ్బటి రామ్ గౌడ్, భూ నిర్వాసితులు జి. సురేందర్ రెడ్డి, సందగళ్ల మల్లేశ్, జాల వెంకటేశ్, మారుపాక లింగం తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని, మొదటి గెజిట్ అలైన్‌మెంట్ ప్రకారమే ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణం చేపట్టాలని నిర్వాసిత రైతు ప్రతినిధులు తంగెళ్లపల్లి రవికుమార్, అవిశెట్టి పాండు యాదవ్, కె.భద్రయ్య, ధర్మేశ్ డిమాండ్ చేశారు. భువనగిరి మండలం రాయిగిరి, ఎర్రంబెల్లి, తుక్కాపురం, గౌస్‌నగర్, పెంచికల్ పహాడ్ గ్రామాలకు చెందిన ఆర్‌ఆర్‌ఆర్ నిర్వాసిత రైతులు గురువారం భువనగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అలైన్‌మెంట్ మార్చే వరకు తమ పోరాటాలు కొనసాగిస్తామన్నారు.



## ఇండ్లను నిర్మించే బాధ్యత ప్రభుత్వానిదే

- 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి
- ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్

ఇందిరమ్మ లబ్ధిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకురావడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో .

## గలీజు పనులు రేవంత్ చేస్తడు.. మాకు ఆ ఖర్మ పట్టలేదు

- నిన్ను ఎవరూ ముఖ్యమంత్రి కింద చూస్తలేరు..
- కనపు సింహాసనంపై శునకాన్ని కూర్చుండబెడితే.. ఆ బుద్ధిరాదు..
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు..!
- గలీజు పనులు రేవంత్ చేస్తడు.. మాకు ఆ ఖర్మ పట్టలేదు
- వంద కేసులు పెట్టినా ఎదుర్కొంటాం..
- 'ఫార్ములా-ఈ రేస్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లోనే ఉంచాలి
- కష్టపడి తొలిసారి భారత్‌కు మొదటిసారి తీసుకువచ్చాం.



హైదరాబాద్

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చేందుకే ఫార్ములా-ఈ రేస్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. అవినీతి లాంటి గలీజు పనులు రేవంత్‌రెడ్డి చేస్తడు తప్పా తాము చేయమని, మాకు ఆ ఖర్మ పట్టలేదని కుండబద్దలు కొట్టినట్లుగా ఏసీబీ



## రూ.1,033 కోట్లతో శబరిమల అభివృద్ధి

- మాస్టర్ ప్లాన్‌కు కేరళ మంత్రివర్గం ఆమోదం
- సన్నిధానం, పంపా, ట్రెక్ రూట్ వంటి కీలక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బ్లూప్రింట్
- మొత్తం రూ.778.17 కోట్ల వ్యయంతో సన్నిధానం ప్రాంతాన్ని మూడు దశల్లో అభివృద్ధి
- 2034-39 మధ్య చేపట్టనున్న మూడో దశ పనులకు రూ.77.68 కోట్లు
- అటవీ మార్గంలో ప్రయాణించే యాత్రికుల సురక్షితం, సౌకర్యం కోసం వాహన రూట్ లేఅవుట్ ప్లాన్

# భూభారతికి గవర్నర్ ఆమోదం

- వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తాం
- ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్

చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు ఆమోదించిన నేపథ్యంలో వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని .

## ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్

- ఎన్నారైల కోసం ప్రత్యేక టూరిస్ట్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ
- అత్యంత నైపుణ్యం కలిగిన దేశం
- విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు
- 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు.
- తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం



16న మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి జయంతి

## ఏర్పాట్లు పూర్తి చేయండి

**- సీఎస్ శాంతికుమారి ఆదేశాలు**

హైదరాబాద్, జనవరి 9 :: మాజీ కేంద్ర మంత్రి, దివంగత ఎస్. జైపాల్ రెడ్డి 83 వ జయంతిని ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 16 వ తేదీన ఎస్. జైపాల్ రెడ్డి జయంతిని స్టేట్ ఫంక్షన్ గా జరుపుతూ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెక్లెస్ రోడ్ లో జైపాల్ రెడ్డి మెమోరియల్ స్ఫూర్తి స్థల్ లో సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ కమీషనర్ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు శానిటేషన్, పార్కింగ్, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు.

## పంచాయతీ ఎన్నికల సందడి షురూ

- తగిన ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం
- ప్రారంభమైన విందులు, వినోదాలు
- ఫ్యూచర్ సిటీ పరిధిలో సందిగ్ధత!
- కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారనే ఊహాగానాలు
- అథార్టీ లేదా కార్పొరేషన్ ఏర్పాటు




మహేశ్వరం, జనవరి 9: సంవత్సర కాలంగా పంచాయతీ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నాయకులకు.. త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనతో గ్రామాల్లోని వివిధ పార్టీల నాయకుల ఆశలకు జీవం పోసినట్లయింది. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగియడంతో అప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. దాంతో ప్రజలే కాకుండా పార్టీల నాయకులూ చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రభుత్వ ప్రకటనతో రాష్ట్ర ఎన్నికల సంఘం జీపీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే గ్రామాల్లో ఓటర్ల జాబితా, వార్డుల విభజన ప్రక్రియను అధికారులు సిద్ధం చేశారు. ఈమేరకు ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారులు, సిబ్బంది వివరాలను 'టీపోల్'లో అప్‌లోడ్ చేయాలని సూచించింది. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల వారిగా అమల్లో ఉన్న రిజర్వేషన్ల వివరాలను జిల్లా అధికారుల నుంచి సేకరించింది. ఓటర్ల జాబితాను గ్రామ పంచాయతీ వార్డుల వారిగా విభజించి అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది జాబితాను కూడా ప్రకటించింది.

# ఇస్నాపూర్ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని మత్స్యకారుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందించడంతో పాటు, మత్స్యకారుల సొసైటీలో నూతన సభ్యత్వానికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్ మత్స్యకార సహకార సంఘం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని వివిధ చెరువుల పరిధిలోగల మత్స్యకార సహకార సంఘంలో నూతన సభ్యత్వం అందించడం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ పరిధిలోని పెద్ద చెరువు చేప పిల్లల పెంపకానికి అనువుగా లేదని సంబంధిత కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు నివేదిక ఇవ్వడం మూలంగా, చేప పిల్లలు పంపిణీ చేయడం మత్స్యశాఖ జిల్లా అధికారి నరసింహారావు ఎమ్మెల్యే జిఎంఆర్ కి తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. చేపల పెంపకం పైన పూర్తిగా ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు ఆర్థికంగా నష్టపోతారని, పెద్ద చెరువు కాలుష్యంపై సమగ్ర నివేదిక అందించాలని పిసిబి అధికారి గీతను ఆదేశించారు. పెద్ద చెరువుకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సభ్యత్వం అందించాలని అధికారులను ఆదేశించారు. పిసిబి నివేదిక అనంతరం పెద్ద చెరువు పరిధిలోని పరిశ్రమల ద్వారా మత్స్యకారులందరికీ ప్రతి ఏటా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రామచంద్రాపురం రాయసముద్రం చెరువు పరిధిలోని మత్స్యకార సహకార సంఘం సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డి ఈ రామ స్వామి, ఇస్నాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాఘవేందర్, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, సలహాదారులు పెంటయ్య, నర్సింలు, రవీందర్, రామచంద్రాపురం ముదిరాజ్ సంఘం సభ్యులు శ్రీశైలం, రాములు, వెంకట్, గాంధీ శ్రీను, పెద్ద రాజు, టెంట్ హౌస్ శ్రీను, ఉమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎవరూ లేని అమ్మకు అంతక్రియలు నిర్వహించిన ఫౌండేషన్.

**– అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన పృథ్వీరాజు**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్చెరు మండలం బానూర్ గ్రామానికి సమీపంలో ఆరు నెలల క్రితం గుర్తుతెలియని వృద్ధురాలు సుమారు(80సం) బస్టాండ్ వద్ద తిరుగుతూ కనిపించారు. వృద్ధురాలు రోడ్డు సమీపంలో పడుకున్నప్పుడు కాలి మీద గుర్తు తెలియని టూ వీలర్ వాహనం వెళ్లడంతో కాలుకు తీవ్ర గాయం అయ్యింది. ఎటువంటి వైద్యం అందకుండానే చాల రోజులు జీవించింది. జంగయ్య అనే గ్రామస్థుడు మానవతా హృదయంతో ముందుకు వచ్చి, అమ్మను పటాన్చెరు ఇంద్రేశం వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఆ వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆమెకు వైద్య చికిత్స అందించి, కావాల్సిన అన్ని సౌకర్యాలు అందించారు. ఆరు నెలల పాటు అమ్మ (వృద్ధురాలు) ఆశ్రమంలో ఆరోగ్య సంరక్షణతో బతికారు. అకస్మాత్తుగా ఈ రోజు ఉదయం అమ్మ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలిసిన ఎమ్ డిఆర్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక యువకులు ఎమ్ డిఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధు, జంగయ్య, వాసు, పుల్లారెడ్డి, అశోక్ కలిసి మానవీయతకు నిలువెత్తు ఉదాహరణగా ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్ డిఆర్ ఫౌండేషన్ సమాజ సేవలో విశేష పాత్ర పోషిస్తూ, సేవా భావాన్ని ప్రోత్సహిస్తోంది. మానవత్వం మరియు బాధ్యతతో నిండిన ఈ ప్రయత్నం ప్రతి ఒక్కరినీ సేవా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రేరేపిస్తుంది.

# బీజేపీ నూతన మండల అధ్యక్షులుగా బక్క వెంకటేష్ గౌడ్...



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండల%శీ% జీడిపల్లి గ్రామానికి చెందిన బక్క వెంకటేష్ గౌడ్ ను భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజక వర్గం మనోహరబాద్ మండల పార్టీ అధ్యక్షునిగా నియమిస్తూ ఆపార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సారంగుల అమర్ నాథ్ ప్రకటించారు,బిజెపి సంఘటన పర్వం పార్టీ అంతర్గత ఎన్నికలలో భాగంగా మనోహరాబాద్ బిజెపి మండల అధ్యక్షుడు గా బక్క వెంకటేష్ గౌడ్ ను నియమించారు. కాగా ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో మొదటి సారి మండల పార్టీ భాద్యతలు అప్పగించినందుకు ఆ%శీ%దుకు తగిన విధంగా న్యాయం చేసి పార్టీ బలోపేతానికి కష్ట పడి కృషి చేస్తానని చెప్పారు. తనకు మండల అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఎం.పి రఘునందన్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,అలాగే పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీస్ లకు ప్రత్యేక శిక్షణ

**– 44వ జాతీయ రహదారిని దత్తత తీసుకున్న సేఫ్ లైఫ్ ఫౌండేషన్**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : 44వ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకై సేవ్ లైఫ్ ఫౌండేషన్ వారు 44వ జాతీయ రహదారి ని దత్తత తీసుకుని ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు గురువారం ఉదయం శిక్షణ ఇచ్చారు. అందులో భాగంగా అతివేగంగా ప్రయాణించే వాహనాలపై ఆటోమేటిక్ ఛానల్ జనరేట్ అయ్యేవిధంగా ఏ.ఎన్.పి.అర్ కెమేరాలు ఏర్పాటు చేశారు. అలాగే రోడ్ ఇంజనీరింగ్ డిఫెక్ట్ ఉన్న ప్రదేశాలను గుర్తించి దానిని సరి చేయడానికి ప్రణాళికల రూపొందిస్తూ 44వ జాతీయ రహదారిపై ఉన్న పోలీసు సిబ్బందిలో ఫస్ట్ రెస్పాండెంట్స్ అందరికీ గురువారం ప్రథమ చికిత్స మరియు శత గాత్రులను సురక్షితముగా తరలించే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సేవ్ లైఫ్ ఫౌండేషన్ వారి సహాయం ఎన్ హెచ్ 44 పై ప్రమాద నివారణకు ఎంతో దోహదపడుతుందని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సి. ఐ రంగ కృష్ణ, ఎస్ ఐ శివానందం, మనోహరబాద్ ఎస్ ఐ సుభాష్ గౌడ్ లతోపాటు సేఫ్ లైఫ్ ఫౌండేషన్ అధికారులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటినుండి సీజీఆర్ టోర్నమెంట్ ప్రారంభం

**– ఏర్పాట్లను పూర్తి చేసిన ట్రస్ట్ సభ్యులు**
**– క్రీడాకారులకు భోజన ఏర్పాట్లు**




గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించనున్న ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలకు ట్రస్ట్ సభ్యులు ఏర్పాట్లను పూర్తి చేశారు. రాత్రి సమయాల్లో ఐమాక్స్ లైట్ల ప్రత్యేక ఏర్పాట్ల మధ్య కబడి వాలీబాల్ పోటీలను నిర్వహించేందుకు ప్రాథమిక పాఠశాల మైదానాన్ని పూర్తి హంగులతో సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లోని క్రీడాకారులను గుర్తించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే క్రీడాకారులకు భోజన ఏర్పాట్లను కూడా చేసినట్లు తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను అందజేయను ఉన్నట్లు అన్నారు. క్రీడాకారులకు అన్ని రకాల వసతులను కల్పించినట్లు తెలిపారు.

# నమ్మకద్రోహం కాంగ్రెస్ నైజం




వాస్తవ తెలంగాణ న్యూస రిపోర్టర్ రవికుమార్ పుల్కల్ తెలంగాణ రైతులను కాంగ్రెస్ నయా మోసం చేసిందని నమ్మకద్రోహం ఆ పార్టీ నైజం మనీ బి ,ఆర్, ఎస్, మండల అధ్యక్షుడు మాచర్ల విజయకుమార్ విమర్శించారు, ప్రధాన హామీని నెరవేర్చకుండా రైతంగానికి తీరని ద్రోహం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు ముక్కు నేలకు రాయాలన్నారు ,డిక్లరేషన్ పేరుతో నమ్మించి నయా వంచన చేసిన కాంగ్రెస్ 70 లక్షల మంది రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఓట్ల కోసం కాంగ్రెస్ తప్పుడు హామీలు ఇచ్చిందని ఆ పార్టీని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించదన్నారు, తాము అధికారంలోకి వస్తే 15000 ఇస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పిన మాటలు ఏమి అయ్యాయని ప్రశ్నించారు ,రైతు భరోసాగురించి ఇప్పుడు ఆయన చెబుతున్న మాటలు ఎవరు నమ్మడం లేదన్నారు, అధికారంలోకి వచ్చాక ఆ పథకం అమలుకే గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు ,తామ ప్రభుత్వం రైతుబంధు క్రింద ఇచ్చిన 10 వేలను బిచ్చమన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు చేస్తుందేమిటని నిలదీశారు, ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా? రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని మాచర్ల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు,

# తూప్రాన్ పట్టణ అధ్యక్షులుగా భూమన్నగారి జానకిరామ్ గౌడ్...



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణానికి చెందిన భూమన్నగారి జానకిరామ్ గౌడ్ ను రెండోసారి భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజక వర్గం తూప్రాన్ పట్టణ అధ్యక్షునిగా నియమిస్తూ ఆపార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సారంగుల అమర్ నాథ్ ప్రకటించారు,బిజెపి సంఘటన పర్వం పార్టీ అంతర్గత ఎన్నికలలో భాగంగా తూప్రాన్ పట్టణ బిజెపి అధ్యక్షుడు గా బి.జానకిరామ్ ను నియమించారు. కాగా ఈ సందర్భంగా జానకిరామ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో రెండో సారి పార్టీ భాద్యతలు అప్పగించినందుకు ఆ%శీ%దుకు తగిన విధంగా న్యాయం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. తనకు పట్టణ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఎం.పి రఘునందన్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,అలాగే పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు ఇవ్వాలి కలెక్టర్ వల్లూరు క్రాంతి.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం: సంగారెడ్డి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాల రైతులకు విరిగా అందజేయాలని కలెక్టర్ అల్లుడు కాంతి అన్నారు బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహించారు 2025-26 సంవత్సరానికి దేవి ఫ్యాక్టరీ రుణాలు జరిగి వివిధ డైరీ గొర్రెలు సాట్రీ రుణాల జారి వివిధ దేవీ గొర్రెల క్వాడ్రి నట్లు ఫైనాన్స్ గౌరీ గొడుగు తేదీ సమయంలో నిర్ణయించాలని ఆయన తెలిపారు. ఇప్పటికీ ఇచ్చినటువంటి రుణాలను అందరూ కట్టారని ఇకనుంచి ఇచ్చేటటువంటి రుణాలను కలెక్టర్ గారు జమ చేసి ఇవ్వాలని రైతులు కోరారు. ఇలాంటి అప్పుడు బ్యాంకు వారు ఇబ్బంది పెడుతున్నారు, ఎందుకంటే బ్యాంకు రుణాలపై వస్తున్నటువంటి రుణాలను బ్యాంకు వారు సద్విని హెూమ్ చేసుక ప్రతి ఇంటిలో రుణాలు ఉంటాయి సాకేత్క వర్ణామాలు సంవత్సరానికి దేవి ఫారాలు రుణాలు బ్యాంకు విధానాలు ఉంటాయి కానీ వారికి మళ్ళీ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు అలాంటప్పుడు బ్యాంకు వారు మొండిగా మాట్లాడుతున్నారని రైతులు తెలిపారు బ్యాంకు వారికి ఏమీ లబ్ధి చెప్పుకుంటుందో తెలియదు కానీ చెప్పినా ఆదేశాల మేరకు వాళ్లు పనిచేయడం లేదని ఆరోపిస్తున్నారు. మెయిన్ గా సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం సహకార కేంద్ర బ్యాంక్ అంటే జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉన్నటువంటి కేంద్రంలో అడిగినటువంటి అడిగినా వారు స్పందించడం లేదు ఎందుకంటే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ గారికి అడిగిన. మేము లోన్లు ఇవ్వడం లేదు వేరే బ్యాంకు లో చూసుకోండి అనే చెప్పే విధానం మాకు నచ్చలేదని రైతులు ఆరోపిస్తున్నారు అలాంటప్పుడు బ్యాంకు ఎందుకు ఉందని సంగారెడ్డి వ్యవసాయ అనుబంధ రంగాలకు రాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించిన పూర్తి వివరాలు తెలవకుండా చెప్పడం అంటే పెద్దవారికి ఇస్తారు గానీ పేదవారికి ఇవ్వడం లేదని రుజువైందని వారు తెలిపారు.

పెద్దవారు రుణాలు లక్షల్లో ఉంటాయి పేదవారు రుణాలు తక్కువలో ఉంటాయి అలాంటప్పుడు కోట్ల రూపాయలకి ఇవ్వాలా లక్ష రూపాయలకి ఇవ్వాలా అర్థం కాక వాళ్లు చేసే పని ఏముంది రుణాలు ఇచ్చేది పెద్దవారికి ఇస్తారు చిన్నవారికి ఇవ్వరు కాబట్టి చిన్నవారపోయాడు రుణాలు ఇవ్వడం లేదు అని చెప్తారు అన్న ఇబ్బందికరంగా ఉందని తెలిపారు

# సంగారెడ్డి జిల్లా గురుకుల పాఠశాలలను తనిఖీ చేసిన జడ్జి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ.మాణిక్యం: సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాలను జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రమేష్ గురువారం ఆకస్మికంగా పనిచేశారు. పాఠశాలలోని వంటగది, మరియు మరియు స్టోర్ రూమ్ పరిశీలించారు. గోకుల పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండాలని సూచించారు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గురుకుల అనే విషయం రావద్దు మహాత్మారావు జ్యోతి పూలే బిసి గురుకుల పాఠశాలను జిల్లా స్థాయి న్యాయస్కార సంస్థలు అన్ని సందర్శించిన గవర్నమెంట్ చేసే విధానం ఈ విధానాలు మార్చుకొని వంటలు అలాంటి విద్యార్థులకు సౌకర్యాలు మంచిగా చేయాలని ఆయన సూచించారు అంటే తనిఖీ చేసిన జడ్జి స్టోర్ రూమ్ పరిశీలించి వివిధ రకాల శుభ్రమైన వంటకాలను ఆయన పరిశీలించారు ఇలాంటి వంటి వంటకాలు ఉంటే సరిపోతుంది అని ఆయన తెలియజేశారు. ఇందులో భాగంగా పాఠశాల శుభ్రంగా

ఉండాలని సూచించారు విద్యార్థుల్లో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



వాస్తవ తెలంగాణ, శంషాబాద్: మున్సిపల్ పరిధిలో చారి నగర్ లో దర్మజి కుంట, గొల్లకుంట ను హైడ్రా కమీషనర్ రంగనాథ్ సందర్శించారు, నాలాల పక్కన ఉన్న నిర్మానాలను తొలగించాలని అధికారులకు సూచించారు, ధర్మోజికుంట గొల్ల కుంటలో ఉన్న భూమి విస్తరణను తగ్గించి భూకబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, ఆ భూమిలో ఉన్న అక్రమ నాళాలు, అక్రమ గోడలు, అక్రమ భవనాలు వెంటనే తొలగిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. రాజేంద్రనగర్ గాని శంషాబాద్ గాని ఇలాంటి నాలాలపై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం ఎట్టి పరిస్థితుల్లోని వదలమని, అధికారుల నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్య తీసుకొని సస్పెండ్ వేటు పడుతుందని అన్నారు. నాళాలపై, బఫర్ లో ఉన్న భూములను ఉన్న నిర్మాణాలని వెంబడే తొలగిస్తామని హెచ్చరించారు. అధికారులను నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేసామని అన్నారు.

# తారా కళాశాలలో ప్రవాసి భారతీయ దివస్




సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ప్రవాసీ భారత్ దివస్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర సిద్దిపేట అధికారి కిరణ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి వచ్చి, భారత దేశంలోని పరిస్థితులను పరిశీలించి ఇక్కడ ఉండి స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడం జరిగిందని, మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి వచ్చిన సందర్భాన్ని గుర్తు పెట్టుకొని ప్రవాసీ భారతీయ దివస్ ను జరుపుకోవడం జరుపు జరుగుతుందని తెలిపినారు. ఈ సంవత్సరము ఒడిస్సాలో ప్రవాసీ భారతీయ దివస్ను కేంద్ర హెూం శాఖ మరియు మానవ వనరుల శాఖ ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఆ కార్యక్రమములో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రవాసీ భారతీయ అవార్డును ఇతర దేశాలలో ఉండి భారతదేశానికి సేవలను అందించినటువంటి వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. భారతదేశ వాసులు ఇతర దేశాలలో నివాసం ఉంటూ వివిధ రంగాలుగా భారతదేశానికి సేవలను అందిస్తున్నారని అటువంటి వారిలో అత్యధికంగా భారత దేశ అభివృద్ధికి కృషి చేసినటువంటి ప్రవాస భారతీయులకి ప్రవాసీ భారతీయ దివస్ను పురస్కరించుకొని ప్రవాసీ భారతీయ అవార్డును ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ సుమతి దేవి,తెలుగు విభాగ అధిపతి డాక్టర్ మహంతయ్య ,తెలుగు అధ్యాపక బృందము డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో నెహ్రూ యువ కేంద్ర సంగారెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సహకారముతో బ్లాక్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించడము జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర అధికారి కిరణ్ మాట్లాడుతూ తాము తారా కళాశాల ఆధ్వర్యంలో తారా కళాశాల మరియు సదాశివపేట, జహీరాబాద్, జోగిపేట నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాలికలకు కబడ్డీ ,బాలురకు వాలీబాల్ మరియు టెన్నికాయిట్ డబుల్ ,400 మీటర్స్ రన్నింగ్ వంటి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. ఈ పోటీలు రేపటి వరకు జరుగుతాయని విజేతలకు బహుమతి ప్రధానం చేయడము జరుగుతుందని తెలిపినారు. అదేవిధంగా వాలీబాల్ మొదటి స్థానంలో నిలిచిన విజేతలకు మెడల్ తో పాటు క్రీడా సామగ్రిని, కబడ్డీలో మొదటి స్థానంలో నిలిచిన టీం కి మెమెంటోతో పాటు క్రీడా సామగ్రిని అందించడం జరుగుతుందని ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి సర్టిఫికెట్లతో సన్మానం చేయడం జరుగుతుందని తెలిపినారు. క్రీడల వల్ల శారీరిక దారుఢ్యముతో పాటు మానసిక వికాసము జరుగుతుందని, క్రీడలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడంతోపాటు, వ్యక్తి జీవితంలో ప్రధానమైన పాత్రను నిర్వహిస్తాయని, అందుకే ప్రభుత్వాలు విద్యతోపాటు క్రీడలకు ప్రధాన స్థానము ఇవ్వవలసిన అవసరం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ జగదీశ్వర్, శ్రీమతి నిర్మల, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అశ్విని, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ సమదీదేవి, ఎన్వైకె సభ్యులు అజయ్, సాయిరాం, అనిల్ రెడ్డి ఇతర అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సన్మానించరు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట హైదరాబాద్ తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఎంపీ న్యాయవాది కోవూరిసత్యనారాయణ గౌడ్. ఈ సందర్భంలో తెలంగాణ నాలుగు కోట్ల ప్రజానీకాన్ని దృష్టిలో ఉంచుకొని స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చుటలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధించుటకై పలు కీలకమైన విషయాలను తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పునిర్మల జయప్రకాశ్ రెడ్డి గారితో చర్చించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారత మంత్రులకు, ఎమ్మెల్యేలకు మరియు నాయకులకు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పిరమిడ్ ధ్యాన ప్రచారకులు దత్తు మాస్టర్, పీపుల్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా చైర్పర్సన్ నిర్మల రాణి మరియు వివిధ జిల్లాల ప్రముఖులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి నేడు వైకుంటపురంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి పట్టణంలోని శివారులో శ్రీ వైకుంటపురం లోని ఈనెల 10న వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు గురువారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 4:30 గంటల నుంచి ఉత్తరద్వారా మీదుగా వెంకటేశ్వర స్వామి దర్శనం ఉంటుందని పేర్కొన్నారు. ఒకటి పాయింట్ 50 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని తెలిపారు. అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ వైకుంఠ ఏకాదశి వేడుకల్లో నిర్వహిస్తున్నటువంటి వెంకటేశ్వర స్వామి దర్శనం అందరికీ ఉంటుంది కానీ దేవాలయ ప్రధాన అర్చకులు వృధా చార్యులు ఆశీర్వాద నాలుగు తీసుకుంటే బాగుంటుంది అని అందరూ ఏర్పడుతున్నారు. ఇలాంటప్పుడు ఒక పూజారి అయినా వేడుకల్లో పాల్గొని వైకుంఠ ఏకాదశి వేడుకల్లో ప్రత్యేకంగా నాలుగు సంవత్సరాల నుంచి ఉంటున్నటువంటి సి వరదచార్యులు గారు వచ్చినటువంటి సందర్భంలో సంగారెడ్డి లోని శ్రీ వైకుంఠ పురం అనే విషయం విలువలోకి వచ్చిందని మీడియా ద్వారా మేము తెలుపుతున్నాం. ఇలాంటప్పుడు వరదచార్యులు గారు మీదుగా వైకుంఠ ఏకాదశి వెంకటేశ్వర స్వామి దర్శనం స్వామివారి దర్శనాన్ని అవకాశం ఉందని చెప్పారు అలాంటప్పుడు అందరూ క్యూ లైన్ లో ఉండి దర్శనం చేసుకుని వెళ్లిపోవాలని ఆలయ భోజనాలు కూడా చేసుకొని వెళ్లిపోవాలని ఆయన తెలిపారు.

## 16వ వార్డ్ పార్క్ అభివృద్ధికి 10,000/ రూపాయలు ఆర్థిక సాయం చేసినా జూపల్లి నరేష్...

### అహ్లాధానికి,ఆరోగ్యానికి పార్క్ లు అవసరం..జూపల్లి నరేష్.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డులో పార్కు అభివృద్ధి కొరకు బిజెపి సీనియర్ నాయకులు నాగారం మున్సిపల్ కార్యదర్శి జూపల్లి నరేష్ 10,000/రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తడిసిన సూర్య శేఖర్ రెడ్డి, బి సురేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. జూపల్లి నరేష్ మాట్లాడుతూ పర్యావరణ పచ్చదనం ఉండాలంటే పార్కులు అభివృద్ధి చెందాలి అని అన్నారు. అలాగే కాలనీవాసులందరూ పార్క్ ను అహల్లధానికి, ఆరోగ్యనికి సద్వినియోగపర్చుకోవాలని బిజేపీ నాయకులు జూపల్లి నరేష్ కోరారు.

## విద్యార్థులకు ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల తంగడపల్లి మండలం సదాశివపేట లో ఎం రవీందర్ రెడ్డి అండ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ తరఫున డి సుమలత విద్యార్థులకు ట్రాక్ సూట్ మరియు షూ పంపిణీ చేయడమైనది ఈ సందర్భంగా శ సుమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా తమ జీవితంలో ఇతరులకు సహాయం చేసే అవకాశం కలిగించాలని ఆ భగవంతుని ప్రార్థించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేందుకు తమ ట్రస్ట్ సహాయం చేస్తుందని తెలియజేశారు. మండలంలో ఎన్నో పాఠశాలకు డ్యూయల్ డెస్క్, సివిల్ వర్క్స్, వాటర్ ప్లాంట్స్ మొదలగు అవసరాలను తమ ట్రస్ట్ ద్వారా అందించామని తెలియజేశారు. ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోపరుచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ ఎంఈఓ సుధాకర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వినయ్ కుమార్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి ,నారాయణ రావ్,రాం నరసింహారెడ్డి,ఐజాక్ సిఆర్పిలు నాగరత్నం,రాజేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయులు సీతామహాలక్ష్మి సంతోష విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టికెట్ ఏదైనా యాప్ ఒక్కటే

ఇక నుంచి టికెట్ ఏదైనా 'మీ టికెట్' యాప్ ఒక్కటీ మీ దగ్గరుంటే చాలు. ఆర్టీసీ, మెట్రో టికెట్లు, తెలంగాణలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో దర్శనం, ఇతర సేవలు లభించనున్నాయి. ఇందుకు సంబంధించిన టికెట్లు, పార్కులు, ఇతర పర్యాటక స్థలాల్లో క్యూలైన్లలో నిరీక్షించాల్సిన అవసరం లేదు. ఒకే ఒక్క క్లిక్‌తో మీసేవ రూపొందించిన టికెట్ యాప్ లో ఎంట్రీ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సర్వీసెస్ డెలివరీ(ఈఎస్డీ) రూపొందించిన అడ్వాన్స్‌డ్ 'మీ టికెట్' యాప్ ను ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు గురువారం(జనవరి 9) సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు.ప్రజలకు సుపరిపాలన అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ సాయంతో పౌర సేవలను ప్రజల ముంగిటకు చేరవేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో సంబంధిత నిపుణులను భాగస్వామ్యం చేస్తున్న మంత్రి. అన్ని రకాల టికెట్ బుకింగ్స్ ను ఒకే ప్లాట్ ఫాంపైకి తెచ్చేందుకు వీలుగా ఈ యాప్ ను రూపొందించామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి తరహా యాప్ లను మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఈ యాప్ లో తెలంగాణలోని 15 ప్రముఖ దేవాలయాలు, 129 పార్కులు, 54 బోటింగ్ ప్రదేశాలు, జూ, మెట్రో, ఆర్టీసీ, మ్యూజియాలు, ప్లే అండ్ ఎంటర్ టైన్ మెంట్ జోన్స్ కు సంబంధించిన టికెట్లను తీసుకోవచ్చని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంతేకాకుండా ఈ యాప్ ద్వారా జీహెచ్ఎంసీ పరిధిలోని కమ్యూనిటీ హాళ్లు, జిమ్ లు, స్పోర్ట్ కాంప్లెక్స్ లను బుకింగ్ చేసుకోవచ్చు. మీరు ఎంచుకున్న లొకేషన్ కు సమీప ప్రాంతాల్లోని చూడదగిన ప్రదేశాలుంటే.. ఆ సమాచారం కూడా యాప్ లో ఆటోమేటిక్ గా కనిపిస్తుందని మంత్రి తెలిపారు. 'ఈ యాప్ ను చాలా సులువుగా వినియోగించుకోవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చు. ఇతర ప్లాట్ ఫాంల మాదిరిగా ఈ యాప్ లో అదనంగా ఎలాంటి ఛార్జీలను వసూలు చేయం' అని మంత్రి వివరించారు.


## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం. సంగారెడ్డి జిల్లాలో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ అన్నారు కలెక్టర్ కార్యాలయంలో గురువారం వి ఐ టి యు సి డైరీ ఆవిష్కరించారు ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అంటే ఏమిటి ఓన్లీ కలెక్టర్ గా ప్రభుత్వ పథకాలు అని చెప్తున్నారు కానీ మండలాల వారిగా జిల్లా పరిషత్ల వారీగా బ్యాంకులవారీగా వెళ్ళిపోతే వాళ్ళు ఏమంటున్నారంటే ప్రభుత్వ బతకాలను మేము చేయాలంటే వారు ఇచ్చే అనుబంధమైన సంస్థ లీటర్లు కానీ వాళ్ళు ఇచ్చే అనుబంధమైన రూపాయలు గాని ఇవ్వడం లేదని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ తెలపడం నిజమే కానీ అక్కడ జరిగేది ఒకటి ఇక్కడ చెప్పేది ఒకటి రెండు రకాల ప్రకటిస్తే ఇది నిజం కాదు పుట్టింది ఒకటి పెరిగింది ఒకటి చదివింది ఒకటి వేదం ఒకటి పండితం ఒకటిఅలాంటప్పుడు తప్పుడు ప్రచారాలు చేయకుండా ఏది ఏమైనా కృషి చేస్తాను నేను జిల్లాకు అని సమాధానం చెప్పి కలెక్టర్ గారు సమాజానికి ప్రతి పౌరుని గాని ప్రతి ప్రజలకు గాని ప్రతి ఆడ మహిళలకు గాని జబ్బు చెప్పే తనం ఉండాలి. కలెక్టర్ ఆఫీస్ లో ఉండి మేము అది చేస్తాము ఇది చేస్తాం అని చెప్పడం కాదు అలాంటి విషయంలో ఎవరు పట్టించుకోరు ప్రభుత్వ ఆలా బతకాలను చదివినయం చేసుకోవాలని సూచిస్తున్నారు కానీ ఆ యొక్క సంస్థ పథకాలు ఏమిటి వాటి యొక్క సంస్థ పేరు ఏమిటి? ఆ సంస్థ పథకాలు ఏంటి అనేది గ్రహించాలి. అంటే తెలవని ప్రజలను మోసం చేస్తున్నటువంటి ఇలాంటి పథకాలకు ఎందుకు మీరు చెబుతున్నారు కంపల్సరిగా సోమవారం నాడు ఇస్తున్నటువంటి ప్రజాపాలన దరఖాస్తులను ఎందుకు పెండింగ్లో పెడుతున్నారు మీరు చేసే పనైంది విలేజ్ తిరగడమా జిల్లాలు తిరగడమా తాలూకాలు తిరగడమా అసలు పని చేస్తున్నటువంటి సమస్య ఏంటి. అని ప్రజలు వాపోతున్నారు ప్రజలకు విసుగొచ్చింది ఒక్క సంవత్సరం నుంచి విసిగిపోయి ప్రజల సమస్యలను తీర్చుకో పోవడంతో కలెక్టర్ గాని ఆర్డిఓ గాని డిఎస్పీ గాని సీఎం గాని పీఎం గానీ ఎవరైనా మేము ముందుకు వస్తాము వచ్చి మాట్లాడమని మా దగ్గర అని చెబుతున్నారు. ధైర్యం లేని సీఎంలు ధైర్యం లేని పీఎంలు ఉంటే ఏంటి లేనిదే ఏంటి ధైర్యం లేని కలెక్టర్లు




ధైర్యములేని ఆర్డివోలు ధైర్యం లేని ఎంపీడీవోలు ధైర్యం లేని అనేకమంది ఉద్యోగస్తులు ఉన్నారు ఎంతమంది ఉద్యోగస్తులు ఉన్నారు ఏమీ తెలవకుండా ఉన్నారు అసలు పథకాల సమస్యలు తెలవకుండా ఉండడం కలెక్టర్ ఆఫీస్ లో చనియంగా మారింది ఇలాంటి చర్చ ఏడ పెట్టాలి ఏం చేయాలి అనేది వారికి తెలవకపోవడం విచారకరం. మంత్రి వస్తున్నాడు వెళ్తున్నాడు పోతున్నాడు అంతేగాని పథకాల విషయాలలో వస్తున్నాయా లేవా అవి చూసుకోవడంలో విఫలమైతున్న కలెక్టర్ కార్యాలయాలు ఇకనైనా పరిష్కారంలో ముందుకు రావాలని ప్రజలు తెలుపుతున్నారు.

## గూగుల్ లో తెగ సర్చులు ట్రెండ్ అవుతున్న లొట్టపీసు..



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : లొట్టపీస్ ఈ పదం రాజకీయనాయులకు ఇప్పుడు ఊత పదంగా మారింది కేటీఆర్ పార్ముల- ఈ రేసు కేసుతో ఒకరికి ఒకరు ప్రతి పక్షాలు విపక్షాలు ఇప్పుడూ ఈ పదాన్ని ఊత పదంగా వాడుతున్నారు.మొదట కేటీఆర్ లొట్ట పీసు కేసు గిదెంత నాకు అట్లవోయి ఇస్తలోస్తా అని ప్రారంభించరూ. అక్కడితో ఆగకుండా మొన్న కేటీఆర్ క్యాష్ పిటిషన్ కొట్టేసేవరికి లాయర్లతో పోలీస్ స్టేషన్ కి వెళ్లగా అనుమతి ఇవ్వలేదు.ఇదే విషయంపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు మంగళవారం నాడు మనోహరబాద్ ప్రైమరీ హెల్త్ సెంటర్ దగ్గర మీడియా తో మాట్లాడుతూ లొట్టపీస్ కేసు ఎంత అటు వెళ్ళి ఇటు వస్త అంటివి కదా రామన్న లాయర్లను తీసుకుని ఎందుకు వెళ్తున్నారు అని చురకలు అంటించారు.

### ట్రెండ్ అవుతున్న లొట్టపీసు గూగుల్ జనాల సెర్చ్....


ఈ పదం ట్రెండ్ అయ్యే సరికి జనాలు ఏంట ఇది అని వెతకడం మొదలు పెట్టారు.మన గ్రామాలలో చెరువులో మొలిచే తుటి పువ్వు ఈ లొట్ట పీసు తెల్లని పూత తో లొట్ట పై ఉంటది కాబట్టి దీనిని లొట్టపీసు అంటారు.టెంపితే రబ్బర్ లాగా సాగుతుంది కావున రబ్బర్ పువ్వు అనికూడా అంటారు.ఇదే కాకుండా ఇది విషపూరితం కూడా ఈ ఆకు తింటే పిచ్చి దురద లాంటివి వస్తాయి అంటారు. చెరువులో నాచు ప్రాంతంలో ఇది బాగా పెరుగుతుంది ఉపయోగాలు గతంలో రైతన్నలు లొట్టపీసు చెట్ల ఆకులను నీడలో ఎండబెట్టి.. గో మూత్రంతో కలిపి సేంద్రియ ఎరువులా ఉపయోగించేవాళ్లు. వీటి ఆకులను నీడలో ఆరబెట్టి, నిప్పులపైన పొగలాగా వేసి దోమలను పారదోలేవారు. ఆయుర్వేద చికిత్సలో పైపూత ఔషధంగా లొట్టపీసు ఆకులను వాడేవారు. తేలు కాటుకు మందులా ఉపయోగించేవారు. లితామరలాంటి చర్మవ్యాధులకు ఈ చెట్లు ఔషధంగా పూర్వకాలంలో వాడేవారు పల్లెల్లో ఈ కట్టెలతో దడి చేసి.. పశువులకు రక్షణ గోడగా కట్టుకునేవారు. బెండ్లులేని టైంలో లొట్టపీసు కట్టెలను పిల్లలు వీపునకు కట్టుకొని ఈత నేర్చుకునేవారని పెద్దలు చెబుతారు.

## దండుపాల్యం గ్యాంగ్ సినిమాను మరిపించిన అత్తా కోడళ్ళు




అత్తా కోడళ్ళు అంటే కామన్‌గా కస్సు బుస్సులాడుకుంటారనేది నానుడి..! కానీ ఈ అత్తా కోడళ్ళు మాత్రం సంథింగ్ స్పెషల్..! తాళం వేసి ఉన్న ఇళ్ళు కనబడితే చాలు ఇళ్ళు గుల్లే..! కలిసి కన్నం వేసి దొరికినకాడికి దోచుకుంటున్న ఆ ముఠా పోలీసులకు నిద్ర లేకుండా చేశారు. వరంగల్ జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఆ మహిళా దొంగల ముఠాను పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. వారి వద్ద దొంగిలించిన సొత్తంతా రికవరీ చేసి కటకటాల్లోకి పంపారు. అచ్చం దండుపాళ్యం సినిమాను తలపించిన అత్తా కోడళ్ళ దోపిడీ కహాని మీరు తెలుసుకోండి..!పగలంతా చిత్తు కాగుతాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరుకుంటున్నట్టు నటిస్తారు. తాళం వేసి ఉన్న ఇళ్ళను టార్గెట్ చేస్తారు. రాత్రిపూట దోపిడీలకు పాల్పడడం వీళ్ళ హాబీ. ఈ అత్తాకోడళ్ళు అచ్చం దండుపాళ్యం సినిమాను మరిపించే తరహాలో దొంగతనాలకు పాల్పడి, అటు పోలీసులకు.. ఇటు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఎట్టకేలకు పక్కా ఫ్లాన్ వేసి, అత్తా కోడళ్ల గుట్టురట్టు చేశారు వరంగల్ జిల్లా పోలీసులు. హనుమకొండలో తాళంవేసి ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ఈ మహిళా దొంగల ముఠాను ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. గత నెల రోజులుగా భీమారం, గోపాలపురం, విజయనగర్ కాలనీలో పలు ఇళ్ళల్లో దోపిడీలకు పాల్పడ్డారు. ఇంట్లో ఎవరు లేని సమయాన్ని గమనించి, ఇంటి తాళం పగలగొట్టి అందులోని సొత్తంతా ఎత్తుకుపోయారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లు, పక్కా ఆధారాలతో దొంగలను గుర్తించారు పోలీసులు. దోపిడీలకు పాల్పడిన ఈ మహిళా దొంగలు వరంగల్ శివారు బుడగ జంగాల కాలనీకి చెందిన లచ్చమ్మ, ఆమె కోడళ్ళు మేరీ, కనకలక్ష్మీగా నిర్ధారించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారి వద్ద నుంచి 17 తులాలకు పైగా బంగారు ఆభరణాలు రికవరీ చేశారు. అత్తా కోడళ్ళు ముగ్గురిని కటకటాల్లోకి పంపారు. చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఎరుకుంటున్నట్లు నటించి దోపిడీలకు పాల్పడడం వీళ్ళ హాబీ అని పోలీసులు తెలిపారు.

## కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న భవనం



రంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. రాజేంద్రనగర్ పరిధిలోని బండ్లగూడలో నిర్మాణంలో ఉన్న భవనం స్లాబ్ సెంట్రింగ్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఏడుగురు కార్మికులకు గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు, క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అతి కష్టం మీద కార్మికులను బయటకు తీసిన స్థానికులు.. ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. నిర్మాణంలో ఉన్న భవనం వద్ద స్లాబ్ కోసం సెంట్రింగ్ కొడుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ఒక్కసారిగా సెంట్రింగ్ కుప్ప కూలింది. ప్రమాద సమయంలో పదుల సంఖ్యలో కార్మికులు సెంట్రింగ్ కింద ఉన్నట్టు సమాచారం. అయితే ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా, ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో స్పాట్‌కు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రాణ నష్టం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు స్థానికులు. ఎలాంటి జాగ్రత్త పాటించకుండా ఓ నిర్మాణ సంస్థ నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్మికుల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్న నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా నాగారం లో సెంట్ బేతనియా పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సెంటు బేటానియా స్కూల్లో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్ని వందల వృత్తులు ఉన్నా వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తే.. అందుకే ఆ వృత్తి అంటే నాకు ఎంతో గౌరవం అని అబ్దుల్ కలాం తెలిపారు. విద్య అనేది శాంతి, న్యాయం, స్వేచ్ఛ మరియు అందరికి సమానత్వం తో కూడిన ప్రపంచాన్ని సాధించే సాధనం. అలాంటి విద్య ను అందించే గురువు లందరూ పూజనీయులు. చదువు లేకుండా మంచి జీవితం సాధ్యం కాదు. విద్యార్థి కూర్చొని ఉండే తరగతి గది అంటే నాలుగు గోడలు కాదు నాలుగు దిక్కులు. ప్రపంచాన్ని మార్చాలంటే శక్తి వంతమైన ఆయుధం చదువు ఒక్కటే అని నెల్సన్ మండేలా తెలిపారు. విద్యార్థులు అందరూ ఉన్నత లక్ష్యాన్ని సాధించే క్రమంలో, తాత్కాలిక ఆనందాలను త్యాగం చేయాలి. విద్య అనేది నీడ లాంటిది, దాన్ని మననుంచి ఎవ్వరు వేరు చేయలేరు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి మరియు వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,టిఆర్ఎస్ మున్సిపల్ ప్రెసిడెంట్ తెల్ల శ్రీధర్, కౌన్సిలర్స్ శ్రీనివాస్ గౌడ్, పంగా హరిబాబు నాయకులు పాల్గొన్నారు.

## వాస్తవ తెలంగాణ 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన తూప్రాన్ సీఐ రంగాకృష్ణ

– ప్రజా సమస్యలను వెలికి తీయడంలో ముందడుగు.




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్:** ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో వాస్తవ తెలంగాణ దినపత్రిక ప్రజాసమస్యలను వెలిగి తీయడంలో పక్షపాతం లేకుండా ప్రజల పక్షాన ఎల్లప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ రంగాకృష్ణ తెలియజేశారు, వాస్తవ తెలంగాణ పేపర్ మరిన్ని విజయాలను పొందాలని ఆశ భావం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా రిపోర్టర్స్ కి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## లేటుగా వచ్చారని స్టూడెంట్స్‌ను వీరబాదుడు బాదిన టీచర్

చదువు చెప్పాలి.. తప్పు చేస్తే.. కాస్త గట్టిగా భయం చెప్పాలి. అంతేకానీ ఇలా పశువులను బాదినట్లు బాదితారా..? సిద్దిపేట %-% కొండపాక మండలం దుద్దెడలోని గురుకుల పాఠశాలలో చదువతున్న 30 మంది ఇంటర్మీడియట్, టెన్త్ విద్యార్థులు.. ఉదయం వేళ నిర్వహించిన ప్రత్యేక స్టడీ అవర్స్‌కు వివిధ కారణాల వల్ల ఆలస్యంగా వచ్చారు. దీంతో తన మాట వినలేదని ఫిజికల్ డైరెక్టర్ వాసు చెలరేగిపోయాడు. కర్రతో స్టూడెంట్స్‌ను చితకబాదాడు. ఒళ్లంతా వాతలు తేలడంతో.. తరగతిలో కూర్చోవడానికి తీవ్ర ఇబ్బంది పడ్డారు. తీవ్రంగా గాయపడిన కొందరిని సిద్దిపేటలోని ఒక ఆస్పత్రిలో చికిత్స చేయించినట్లు సమాచారం అందుతోంది.ఫిజికల్ డైరెక్టర్ దాడిలో గాయపడిన మరో విద్యార్థి హర్షవర్ధన్ హైదరాబాద్లోని రామంతాపూర్‌లో నివాసం ఉంటున్న తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో.. వారు పాఠశాలకు చేరుకొని కన్నీటిపర్యంతమయ్యారు. కేవలం స్టడీ అవర్‌కు లేట్ వచ్చారని ఇలా దాడి చేస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డలు సరిగ్గా చదవకపోతే సమాచారం ఇస్తే.. తాము మంచి చెబుతామని కానీ ఇలా దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. ఫిజికల్ డైరెక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పేరెంట్స్ ఆందోళనలను దిగారు

# భూభారతికి గవర్నర్ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

రూపొందించామని , ఈ చట్టాన్ని ఆమోదించిన గవర్నర్ గారికి ప్రభుత్వం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు. అలాగే ఈ చట్టం తీసుకురావడానికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి నా సహచర మంత్రి వర్గ సభ్యులందరికీ , ప్రజాప్రతినిధులు , రాత్రనకా, పగలనకా పనిచేసిన అధికారులు, సిబ్బందికి అలాగే ఈ చట్టానికి పలు సలహాలు సూచనలు ఇచ్చిన మేధావులకు రాష్ట్ర భూయజమానుల తరపున ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ చట్టంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మంత్రిగారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రెవెన్యూ చట్టం -2020 వల్ల తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు . ఈ చట్టం తీసుకువచ్చి మూడు సంవత్సరాలు గడచినా కూడా విధివిధానాలను రూపొందించలేదు. భూ సమస్యలేని గ్రామం తెలంగాణలో లేదు. గత ప్రభుత్వం తమ వ్యక్తిగత స్వార్థం కోసం ప్రయోజనాల కోసం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసింది. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే




కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు అందించడానికి మా ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టింది . గ్రామాలలో రెవెన్యూ పాలనను చూడడానికి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని ఇందుకు సంబంధించిన కసరత్తు కొలిక్కివచ్చింది.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది.ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలి, రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే ఈ ప్రభుత్వ ఆకాంక్ష. ప్రజాపాలనలో ప్రజలు కేంద్రబిందువుగా మా ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని సామన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూశాఖలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయాలి అని అన్నారు.

నోట్:- గవర్నర్ శ్రీ జిష్టుదేవ్ వర్మ గారి ఆమోదం పొందిన భూభారతి బిల్లు కాపీని గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మంత్రిగారికి అందిస్తున్న దృశ్యం

# గలీజు పనులు రేవంత్ చేస్తడు.. మాకు ఆ ఖర్మ పట్టలేదు

-మొదటిపేజీ తరువాయి

అధికారులు స్పష్టం చేశానని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గత పది సంవత్సరాల్లో పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ సాధించిన మన నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో నిబద్ధతతో ఎక్కడా పైసా అవినీతికి తావులేకుండా పని చేశానని విచారణలో ఏసీబీ అధికారులకు చెప్పాను. ఏసీబీ అధికారులు 82 ప్రశ్నలు అడిగారు. కాకపోతే పాడిందే పటరా అన్నట్టు అడిగిందే అడుగుడు తప్ప కొత్త విషయం లేదు. రేవంత్‌రెడ్డి బలవంతంగా కేసు పెట్టించాడని వాళ్లకు అర్థమైంది. అధికారులు కూడా ఇబ్బందిపడుతున్నరు. ఎందుకంటే కేసులో విషయం లేదు' అన్నారు.

**వంద కేసులు పెట్టినా ఎదుర్కొంటాం..**

'ఫార్ములా-ఈ రేస్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లోనే ఉంచాలి. కష్టపడి తొలిసారి భారత్‌కు మొదటిసారి తీసుకువచ్చాం. ఇక్కడ ఉంటేనే మన రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, భవిష్యత్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు హైదరాబాద్, తెలంగాణను ఒక ప్రధాన స్థావరంగా చేయాలని ఒక విజన్‌తో చేసిన పనితప్ప మరొకటి లేదు. పైసలు, అవినీతి లాంటి గలీజు పనులు రేవంత్‌రెడ్డి చేస్తడు తప్ప మేం చేయం. మాకు ఆ ఖర్మ పట్టలేదని కుండబద్దలు కొట్టినట్లు వాళ్లకు చెప్పిన. మీరు ఎన్నిసార్లు పిలిచినా వస్తానని, ఇబ్బంది లేదని చెప్పాను. వారికి ఒక విజ్ఞప్తి చేశాను. కేసు పెట్టారు, విచారణ చేస్తున్నారు పర్వాలేదు. ఇలాంటివి వంద కేసులు పెట్టినా ఎదుర్కొంటం. మీ ప్రభుత్వం, మీరు ఎన్ని కేసులు పెట్టినా.. ఎన్ని రకాల ప్రయత్నం చేసినా.. కేసీఆర్ సైనికులుగా మేం మాత్రం ఖచ్చితంగా ఈ సంవత్సరం మొత్తం ప్రజా సమస్యల గురించే మాట్లాడుతాం.. మీరు ఎత్తగొట్టిన రైతుభరోసా, మీరివ్వని రూ.4వేల పెన్షన్ గురించి మాట్లాడుతాం. ఇస్తానని చెప్పి మోసం చేసిన మహాలక్ష్మి రూ.2500 గురించి మాట్లాడుతాం. ఇస్తానని చెప్పిన 2లక్షల ఉద్యోగాల విషయంలో మా పిల్లల గురించి మాట్లాడుతం. కచ్చితంగా ప్రతి సమస్యను, ఆరు గ్యారంటీలు, 420 హామీలపై మాట్లాడుతాం. ఇలాంటి కేసులు వంద కేసులు పెట్టినా.. మాట్లాడడం వదిలిపెట్టమని చెప్పా'నని కేటీఆర్ పేర్కొన్నారు.

కనపు సింహాసనంపై శునకాన్ని కూర్చుండబెట్టినా దాని బుద్ధి మారదంటూ సీఎం రేవంత్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' కేసు లేదు పీసు లేదు. ఇది ఒక లొట్టపీసు కేసు మాత్రమే. ఇందులో ఇంకా ఏం లేదు. ఈడికేలి పైసా పోయింది.. అక్కడ పైస ఉన్నది. అవినీతి ఎక్కడ జరిగిందని అడిగితే నీళ్లు నములుతున్నరు. అందుకే నేను రేవంత్‌రెడ్డిని అడుగుతున్న. నీకు పైశాచిక ఆనందం ఉంది. నేను జైలుకు వెళ్లినకాబట్టి అందరినీ జైలుకు పంపాలనే నీకు ఆనందం. నేను విదేశాలు తిరిగి పెట్టుబడులు తెచ్చినకాబట్టి నాకు విదేశాల స్థాయిలో రాష్ట్రం, దేశం అభి వృద్ధి చెందాలని నాకుంది. నీకు, మాకు తేడా అదే'నన్నారు.

**నిన్ను ఎవరూ ముఖ్యమంత్రి కింద చూస్తలేరు..**

'ప్రపంచపటంలో హైదరాబాద్, తెలంగాణను పెట్టాలని మా నాయకుడు కేసీఆర్, మా కమిట్‌మెంట్. మేం నీలాగా రూ.50లక్షలతో దొరికిన దొంగలం కాదు. నీలా లుచ్చా పనులు చేసినోళ్లం కాదు. నీకు భయపడేవారు బీఆర్ఎస్ పార్టీలో, తెలంగాణలో ఎవరూ లేరు. ఇది నేను చెప్పడం కాదు.. మీరంతా చూస్తున్నరు. రాష్ట్రంలో ఎవరూ రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి కింద చూస్తలేదు. ఎవరైనా ఏమన్నా అంటే కేసులు పెట్టి లోపటేస్తరు. ఆయనెవరో పేరు మరిచిపోయారని నేను అనను. ఎందుకంటే నిన్ను ఎవరూ గుర్తుపడుతలేరు. సంవత్సరం అయినా కూడా నిన్ను ఎవరూ దేకపోతే నేనేం చేయాలి? అందుకే పెద్దలు ఎప్పుడో చెప్పారు. కనపు సింహాసనమున శునకమును కూర్చుండబెడితే.. దానికి ఆ బుద్ధి రాదు. అందుకే భయపడేది లేదు. బాధపడేది లేదు. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వెళ్తా'నన్నారు.

**ఇది లొట్టపీస్ కేసే..**

'మీరంతా (బీఆర్ఎస్ శ్రేణులు) తదేక దీక్షతోని మన నాయకుడు కేసీఆర్ చెప్పినట్లుగా ఉద్యమంలో ఎంత కమిట్‌మెంట్‌తో పని చేసినమో.. అదే కమిట్‌మెంట్‌తో ముందుకు వెళ్దాం. వాళ్లు ఎన్ని ప్రశ్నలు వేసినా.. ఎన్ని సవాళు విసిరినా.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. కొత్త కొత్త కేసులు పెట్టినా భయపడేది లేదు. తలవంచేది లేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ. ఎవరు ఏమనుకున్నా సరే.. ఇది లొట్టపీసు కేసే. ఆయన లొట్టపీసు ముఖ్యమంత్రే. బరాబర్ కొట్లాడు దాం.. గట్టిగా ముందుకు వెళ్దాం. నేతి బీరకాయలో ఎంత నెయ్యి ఉంటదో.. మైసూర్ బోండాలో ఎంత మైసూర్ ఉంట దో.. ఈ కేసులో ఉంది. కేసు లేదు తొక్క లేదు' అన్నారు.

**రేవంత్‌రెడ్డి ప్రశ్నలు పంపిస్తడేమో..**

ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు విచారణకు పిలిచారా? అని పలువురు ప్రశ్నించగా.. వాళ్ల వద్ద అడిగేందుకు ప్రశ్నలు లేవని.. రేవంత్‌రెడ్డి మళ్లీ పంపిస్తే పిలిస్తారు కావొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. 'ఇందులో ఏం ఉందని అడుగుతున్నరని తాను ఏసీబీ అధికారులను అడిగానన్నారు. ఫైల్ అందులో నుంచి ఇండ్లకు.. ఇండ్ల నుంచి అండ్లకు వెళ్లింది నీకు తీలుసా? అని అడుగుతున్నారని, ఒక మంత్రిగా తెలంగాణ బాగును కోరే వ్యక్తిగా.. నేను నిబ్దతతో మా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు ఈ-రేస్ ఇక్కడ ఉండాలని నిర్ణయం తీసుకున్నానని చెప్పానన్నారు.

ఒక పైసా అవినీతి, చిన్న తప్పుకానీ చేయలేదని.. చేసినట్లు మీ కేసులో మీరే రుజువు చేయలేకపోతున్నారని అన్నట్లు తెలిపారు. అక్రమ కేసు బనాయించి నాలుగు రోజులు జైలులో పెట్టాలనే పైశాచిక, శునకానందం నీకు (సీఎం) ఉంటే.. ఉండొచ్చు. కానీ, భయపడేది ఎవరూ లేరని, తమకు న్యాయస్థానాలపై విశ్వాసం ఉందని, న్యాయస్థానాల్లో తేల్చుకుంటామని.. మళ్లీ పిలిస్తే విచారణకు వెళ్తానని స్పష్టం చేశారు. రేపటి నుంచి బీఆర్ఎస్ నేతలు ఎక్కడివారంతా అక్కడ ప్రజాసమస్యలపై ప్రస్తావిస్తూ ముందుకు వెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ఏర్పాట్లు పూర్తి చేయండి

**ంసీఎస్ శాంతికుమారి ఆదేశాలు**

**హైదరాబాద్, జనవరి 9 ::** మాజీ కేంద్ర మంత్రి, దివంగత ఎస్. జైపాల్ రెడ్డి 83 వ జయంతిని ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 16 వ తేదీన ఎస్. జైపాల్ రెడ్డి జయంతిని స్టేట్ ఫంక్షన్ గా జరుపుతూ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెక్లెస్ రోడ్ లో జైపాల్ రెడ్డి మెమోరియల్ స్ఫూర్తి స్థల్ లో సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ కమీషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు శానిటేషన్, పార్కింగ్, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు.

## ఇండ్లను నిర్మించే బాధ్యత ప్రభుత్వానిదే

-మొదటిపేజీ తరువాయి



ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను మంత్రిగారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్ కు మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమీషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళ్తుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది,ఎలాంటి మధ్యవర్తులకు తావులేకుండా అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటుంది. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీనాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయింది. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టవలసిన కార్యాచరణపై దృష్టి సారించాలని అలాగే అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదటి విడతలో నివాసస్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని, రెండవ దశలో ప్రభుత్వమే నివాస స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని అన్నారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాధలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించాం. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా ఇండ్లు నిర్మించుకోవచ్చని చివరి లబ్దిదారుని వరకు ఇండ్ల మంజూరు చేసి నిర్మించే బాధ్యత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ఆయన మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## ఏఐఎస్ మహిళా అధికారులతో ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు

**సి.ఎస్ శాంతి కుమారి**



హైదరాబాద్, జనవరి 9 :: రాష్ట్రంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేకంగా ఆల్ ఇండియా సర్వీసుల(ఏఐఎస్)మహిళా అధికారులు స్వయంగా తనిఖీ చేసి, హాస్టళ్లలో రాత్రి బసచేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో 540 బాలికల సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయని, ఈ హాస్టళ్లలో విద్యాప్రమాణాలు పెంచడంతో పాటు ఇటీవల పెంచిన డైయిట్ చార్జీల ప్రకారం బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని పేర్కొన్నారు. ఈ హాస్టళ్లలో ూ×ూ మహిళా అధికారుల తనిఖీలపై నేడు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో సి.ఎస్. మాట్లాడుతూ, రాష్ట్రంలో 540 ఎస్.సి., ఎస్.టి. బీసీ, మైనారిటీ విభాగాల బాలికల హాస్టళ్లున్నాయని, ఈ హాస్టళ్లను తొలిదశలో 29 మంది మహిళా ఐ.ఏ.ఎస్ అధికారులు సందర్శించి ప్రస్తుత పరిస్థితులను స్వయంగా పరిశీలించి, హాస్టళ్లలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు,వీటిని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు ప్రతిపాదనలను అందచేస్తారని వివరించారు. ఈ తనిఖీలు గురించి ఇప్పటికే సవివరమైన మార్గదర్శకాలను రూపొందించామని తెలిపారు. కామన్ డైయిట్ నిర్వహణ, విద్యా ప్రమాణాలు, హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, హాస్టళ్ల నిర్వహణ తదితర అంశాలపై ఈ మహిళా అధికారులు పరిశీలిస్తారని వెల్లడించారు. ఈనెల 25 వ తేదీ లోపు తొలిదశ తనిఖీలు పూర్తి చేస్తారని సి.ఎస్ తెలిపారు. తొలిదశ తనిఖీలు ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్ పై సవివరమైన సమీక్ష చేపడతామని అన్నారు. తదుపరి అన్ని స్థాయిల %ూ×ూ% అధికారులతో సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సి.ఎస్ శాంతి కుమారి వెల్లడించారు. ఎస్.సి. డెవలప్మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, ఇతర అధికారులు టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

**గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్లో అధికారులతో కలెక్టర్ సమీక్ష.**




– జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జనవరి 26, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి ల తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు . గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన వేదికను తగిన శ్రద్ధతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవానికి అనువుగా జరిగే పరేడ్ ప్రదర్శనకు అన్ని శాఖల నుంచి సమన్వయం చేసుకొని వేడుకలలో ఇలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో సురక్షితమైన వాతావరణం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు. పోలీసు శాఖ, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్,జాతీయ భావాలు, దేశభక్తి గేయలతో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద శుభ్రత పనులను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వేదిక వద్దకు వచ్చే మార్గాలను పరిశుభ్రంగా ఉంచడం ,తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి పనులపై దృష్టి పెట్టాలన్నారు.



దేశభక్తి గేయలతోవిద్యార్థులు, యువతతో సాంస్కృతిక ప్రదర్శనల ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను తెలిపే శకటాల ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. వివిధ విద్యాసంస్థల నుంచి మంచి ప్రదర్శనల్ని ఎంపిక చేయడం, అవార్డుల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం పట్ల స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాజకీయ ప్రముఖులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సంఘ సేవకులను ఆహ్వానించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తన పనిని సమయానికి పూర్తి చేసి, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ ఓ పద్మజ రాణి , పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆయన ముఖ్యమంత్రి అయ్యారు మరోసారి. తొలిసారి ముఖ్యమంత్రి అయ్యేనాటికి ప్రఫుల్ల కుమార్ మహంతకు రాజకీయాలతో అసలు సంబంధమే లేదు. విశ్వవిద్యాల యం నుంచి నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించాడు. హితేశ్వర్ సైకియా కంటే వయసులో కూడా ప్రఫుల్ల చాలా చిన్నవాడు. మరి ఆనాడు హితేశ్వర్ సైకియా తనకంటే ఇంత చిన్నవాడు తనను ఓడించి ముఖ్యమంత్రి అయ్యారని చెప్పి శాసనసభకు పోకుండా ఉన్నాడా? ఇలాంటి ఉదాహరణలు మనకు అనేకం కనిపిస్తాయి. ఇవేవీ చంద్రశేఖరరావు గారిని శాసనసభకు తీసుకువచ్చేందుకు ఉపయోగపడలేదు.ప్రస్తుత శాసనసభలో తన స్థాయి నాయకులెవరూ లేరు కాబట్టి రాకూడదు అనుకుంటున్నారేమో తెలియదు. ఆయన అలా అనుకుంటూ ఉంటే మాత్రం పొరపాటు చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందిన తెలంగాణ రాష్ట్ర సమితిలో ఇతర నాయకులు ఎంతమంది ఉన్నా ప్రత్యక్ష రాజకీయాల్లో ఆయన లేకుండా పోవడంవల్ల జరిగే నష్టాన్ని నివారించలేరు. భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి వస్తుందా రాదా అనే విషయం పక్కనపెడితే చంద్రశేఖరరావు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండటంవల్ల అసలుకే మోసం వస్తుందేమో!ఏప్రిల్ 27న వరంగల్‌లో జరుగుతుందని చెప్తున్న పార్టీ ఆవిర్భావ సభలో కెసిఆర్ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించబోతున్నారనే విషయం మీద చర్చ జరుగుతున్నది. ఈ సంవత్సర కాలం ఆయన బయటకు రాకుండా ఫామ్ హౌస్‌లో 2023 ఎన్నికల ఓటమికి సంబంధించిన సమీక్షలు జరిపి దిద్దుబాటు చర్యలకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి వాటిని ఏప్రిల్

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794